వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 85 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2024 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|

# తక్షణ సహాయ చర్యలు చేపట్టండి



# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి





## సీఎస్, డీజీపీలను ఆదేశించిన ముఖ్యమంత్రి ....

రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తోన్న నేపథ్యంలో అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదేశించారు. భారీ వర్షాల పరిస్థితులపై ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారితో మాట్లాడారు. ముఖ్యంగా మున్సిపల్, విద్యుత్, వైద్యారోగ్య, రెవెన్యూ శాఖల యంత్రాంగం మరింత చురుకుగా వ్యవహరించేలా చూడాలని సీఎస్‌కు సూచించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను తక్షణమే సహాయక శిబిరాలకు తరలించాలన్నారు.రిజర్వాయర్ల గేట్లు ఎత్తుతున్న క్రమంలో ప్రాజెక్టుల దిగువ ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు.

భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సీఎస్ శాంతికుమారి గారు, డీజీపీ జితేందర్ గారు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లు, కార్పొరేషన్, మున్సిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.






తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి
Retrd.JUDGE
రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 85 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2024 | వెల : రూ 10/-


## నేడు విద్యా సంస్థలకు సెలవు



హైదరాబాద్

గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలకు సోమవారం సెలవు ఇస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతుండటంతో జనజీవనం స్తంభించిపోయిందని పేర్కొంది. పలు ప్రాంతాలు జలదిగ్భందమయ్యాయని తెలిపింది. ఈ నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. ఈమేరకు ఆదివారం సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.



## జల దిగ్బంధంలో బెజవాడ

- ముంచెత్తిన బుడమేరు..జల దిగ్బంధనంలో నగరం
- వరదలో కొట్టుకొచ్చిన మహిళ మృతదేహం
- యువకుడు గల్లంతు..ఘాట్ రోడ్లపై విరిగిపడిన కొండ చరియలు

విజయవాడ

భారీ వర్షాలకు విజయవాడ పూర్తి జల దిగ్బంధంలో చిక్కుకుపోయింది. నడుం లోతు నీటిలో నగరం తేలియాడుతోంది. గత 20 ఏళ్లలో ఎన్నడూలేని విధంగా ముంపునకు గురైంది. ఆదివారం ఉదయం ఊహించని విధంగా వచ్చిన బుడమేరు వరద ఉధృతితో పరిసర ప్రాంతాల్లోని వేలాది ఇండ్లలోకి భారీగా నీరు చేరింది. విద్యుత్తు సౌకర్యం నిలిచిపోవడంతో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. మంచినీరు, ఆహారం కోసం అలమటిస్తున్నాయి. ముఖ్యంగా విజయవాడ సింగ్‌నగర్ ప్రాంతాన్ని

-మిగతా 2 లో



## 24 గంటలు అప్రమత్తంగా ఉండండి



- అధికారులు సెలవు రద్దు చేసుకోండి
- నది తీర ప్రాంతంలో అప్రమత్తంగా ఉండండి
- ప్రాణ ఆస్తి పశువు నష్టం జరగకుండా చూడండి
- ఎప్పటికప్పుడు సమాచారాన్ని సీఎంఓ కార్యాలయానికి పంపాలి
- వరద ప్రభావిత ప్రాంతంలో తక్షణమే సహాయ చర్యలు చేపట్టాలి
- అధికారులకు సీఎం ఆదేశం

హైదరాబాద్

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వివిధ శాఖల ఉన్నతా ధికారులు 24 గంటలూ అప్రమత్తంగా ఉండా లని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమీక్ష

-మిగతా 2 లో




## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

### -నాగ్‌పూర్‌లో సురక్షితంగా ల్యాండింగ్

న్యూఢిల్లీ మధ్యప్రదేశ్‌లోని జబల్‌పుర్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో అప్రమత్తమైన సిబ్బంది విమానాన్ని మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో అత్యవసరంగా సురక్షితంగా ల్యాండింగ్ చేశారు. విమానం టాయిలెట్‌లో ఈ బెదిరింపు లేఖ కన్పించింది. ఆదివారం ఉదయం 7.55 గంటలకు

-మిగతా 2 లో



## రేవంత్‌రెడ్డికి మోడీ ఫోన్

### భారీ వర్షాలు, వరద పరిస్థితుల పై ఆరా

హైదరాబాద్

ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోన్ చేశారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరద పరిస్థితులు, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల్లో వర్షప్రభావ తీవ్రతను సీఎం రేవంత్‌రెడ్డి ప్రధానికి వివరించారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ సహాయక చర్యలు, తీసుకున్న జాగ్రత్తలను వివరించారు. ప్రాణనష్టం జరక్కుండా యావత్ ప్రభుత్వ యంత్రాంగం సహాయకచర్యల్లో పనిచేస్తున్నదని ఈ సందర్భంగా ప్రధానికి తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఎక్కువ నష్టం సంభవించిందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ

-మిగతా 2 లో



## హసీనాను అప్పగించండి

- ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుదలకు తోడ్పడండి
- భారత్‌కు బిఎన్‌పి విజ్ఞప్తి

ఢాకా

బంగ్లాదేశ్ పదవీచ్యుత ప్రధాని షేక్ హసీనాను తిరిగి వెనక్కి పంపించడం ద్వారా భారత్, బంగ్లా దేశ్ మధ్య సంబంధాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలకాలని మితవాద బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) ప్రధాన కార్యదర్శి జనరల్ మీర్జా ఫక్రుల్ అలంగీర్ చెప్పారు. ఆదివారం నాడు పార్టీ 46వ వ్యవస్థాపక దినోత్సవం

-మిగతా 2 లో

## ఆందోళన వద్దు..ఆదుకుంటాం



- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దు
- జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్
- వరద సహాయక చర్యల్లో కాంగ్రెస్ కార్యకర్తలు భాగస్వామ్యం కావాలి
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్

గత రెండు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఆందోళన చెందొద్దనీ, ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో భారీ వర్షాలు,

-మిగతా 2 లో



## వరద సహాయక చర్యల్లో పోలీస్ శాఖ

- రంగంలోకి జిల్లాల ఎస్పీలు, కమిషనర్లు
- వాగులు, కుంటలు, చెరువులు వద్ద పహారా
- ఎక్స్ వేదికగా పలువురికి డీజీపీ అభినందన

హైదరాబాద్,

రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు రాష్ట్ర పోలీసుశాఖ అప్రమత్తమైంది. ప్రభుత్వ ఆదేశాలతో ఎక్కడికక్కడే సహాయక చర్యల్లో నిమగ్నమైంది. పోలీసుస్టేషన్ల పరిధిలో హోంగార్డుల నుంచి సీఐల వరకూ వరద ప్రభావిత జలాశయాల వద్ద పహారా కాస్తున్నారు. జిల్లాల ఎస్పీలు, కమిషనర్లు భద్రతా పరిస్థితిని సమీక్షించి, వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు

-మిగతా 2 లో

# 24 గంటలు అప్రమత్తంగా ఉండండి

(మొదటి తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు తదితరులతో ఫోన్‌లో రివ్యూ చేసి అప్రమత్తం చేశారు. సీఎస్, డీజీపీ, మున్సిపల్, కరెంట్, పంచాయతీ రాజ్, హైడ్రా, ఇరిగేషన్ అధికారులు నిరంతరాయంగా అప్రమత్తంగా ఉండాలని టెలి కాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. జిల్లాల్లో కలెక్టర్లు, ఎస్పీలు, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు 24 గంటలూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు.

అధికారులు సెలవులు పెట్టొద్దన్నారు. సెలవులు పెట్టిన వారు వెంటనే రద్దు చేసుకొని వెంటనే పనుల్లో నిమగం కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అత్యవసర విభాగాల అధికారులు క్షేత్ర స్థాయిలో ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని సీఎంఓ కార్యాలయానికి పంపాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యవసర పనులుంటే తప్పా ప్రజలు బయటకి రావొద్దని



ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏ అవసరం ఉన్నా అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్థానికంగా ఉంటూ సహాయక కార్యక్రమాలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. సహాయ కార్యక్రమాల్లో భాగం కావాలని కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు.

భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వరద నీటిని వృథా చేయకుండా భవిష్యత్తు అవసరాల కోసం ప్రాజెక్టుల పరిధిలోని రిజర్వాయర్లు, చెరువులు, కుంటల్లో నిల్వ చేయాలని సూచించారు. ఎల్లంపల్లికి వచ్చిన వరద నీటిని వీలైనంత మేరకు లిఫ్ట్ చేయాలని, రోజుకు ఒక టీఎంసీ తగ్గకుండా డ్రా చేయాలని అధికారులను ఆదేశించారు. నంది, గాయత్రి పంప్ హౌస్‌ల ద్వారా లిఫ్ట్ చేసి రిజర్వాయర్లు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యామ్‌తో పాటు రంగనాయక్ సాగర్, మల్లన్నసాగర్ వరకు జలాశయాల్లోకి ఏకధాటిగా నీటిని లిఫ్ట్ చేయాలని ఆదేశించారు. రంగనాయక సాగర్ నుంచి నీటిని పంపింగ్ చేసి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నింపాలనీ, అక్కడి నుంచి సింగూర్ ప్రాజెక్ట్, నిజాంసాగర్ ప్రాజెక్ట్ వరకు నీటిని తరలించాలని ఆదేశించారు. కేంద్ర జల సంఘం మార్గదర్శకాల ప్రకారం మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లలో సాధ్యమైనంత వరకు నీటిని నిల్వ చేయాలనీ, కొండపోచమ్మ సాగర్ నుంచి హల్దీ వాగు ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్టుకు నీటిని తరలించాలని ముఖ్యమంత్రి సూచించారు. మల్లన్నసాగర్‌లో గరిష్ఠంగా 18 నుంచి 20 టీఎంసీలు, కొండపోచమ్మ సాగర్‌లో 10 టీఎంసీలు నిల్వ చేయాలని ఆదేశించారు.

# జల దిగ్బంధంలో బెజవాడ

(మొదటి తరువాయి)

బుడమేరు వరద చుట్టుముట్టింది. సుమారు ఎనిమిది డివిజన్లలోని 30 వేల కుటుంబాలకు చెందిన లక్ష మందికిపైగా ప్రజలు వరదలో నీటిలో చిక్కుకుపోయారు. ఐదారు అడుగుల ఎత్తు వరకూ ఇళ్ల చుట్టూ వరద నీరు చేరింది. కొన్ని ఇళ్లలోకి వరద నీరు చేరింది. సుమారు పది గ్రామాలు ముంపునకు గురయ్యాయి. ఆయా గ్రామాలతోపాటు నగరంలోనూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు చిమ్మచీకట్లో గడుపు తున్నారు. వరద ప్రాంతంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. బాధితులను తక్షణం ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు.

### ముందస్తు సమాచారం లేకుండానే గేట్లు ఎత్తివేత

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో బుడమేరుకు భారీ వరద రావడంతో ఎన్‌టిఆర్ జిల్లా జి.కొండూరు మండలం వెలగలే రు రెగ్యులేటర్ వద్ద అధికారులు ఒక్కసారిగా గేట్లు ఎత్తివేశారు. బుడమేరు వరద నీరు ఫెర్రీ వద్ద కృష్ణా నదిలోకి వెళ్లే విధంగా పదిహేనేండ్ల క్రితమే మళ్లించారు. అయితే, ప్రస్తుతం కృష్ణా నది తీవ్ర ఉగ్రరూపం దాల్చి పోతెత్తి ప్రవహిస్తుండడంతో ఫెర్రీ వద్ద నీరు వెనక్కి ఎగదన్నుతోంది. దీనికితోడు తెలంగాణ నుండి వచ్చే వాగుల నీరు కలవడంతో జి.కొండూరు మండలం వెలగలేరు వద్ద బుడమేరు గేట్లను అధికారులు ఎత్తివేశారు. దీంతో, వెలగలేరు, హెచ్ ముత్యాలంపాడు, కవులూరు కొండపల్లి మధ్య సుమారు ఏడు చోట్ల గండ్లు పడ్డాయి. పలు చెరువుల కట్టలు తెగిపో యాయి. దీనిపై ప్రజలకు ఎటువంటి ముందస్తు సమాచా రమూ ఇవ్వకపోవడం, బుడమేరు పరీవాహక ప్రాంతం ఆక్రమణలకు గురికావడంతో అనేక గ్రామాలతోపాటు విజయవాడ నగరం కూడా జలదిగ్బంధంలో చిక్కుకుపోయింది. ఇబ్రహీంపట్నం, కొండపల్లి గ్రామాలు వర్షం నీటితోపాటు ఓవైపు ఎన్‌టిటిపిఎస్ కూలింగ్ కెనాల్, బూడిద చెరువు, మరోవైపు బుడమేరు పోటెత్తడంతో జల దిగ్బంధనంలో చిక్కుకున్నాయి. కవులూరు, ఈలప్రోలు, రాయనపాడు, పైడూరుపాడు, గొల్లపూడి తదితర గ్రామాల్లో పంటలు నీట మునిగాయి. వేలాది ఇళ్లు నీట మునిగి రాకపోకలు స్తంభించిపోయాయి. ఏ క్షణాన ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. . ఓ మహిళ మృతదేహం సింగ్‌నగర్ ప్రాంతానికి కొట్టువచ్చి కారుపై ఇరుక్కుపోయింది. దీంతో, ఆ ప్రాంతంలోవారు తీవ్ర భయాందోళనలకు గురయ్యాయి. విజయవాడ రూరల్ మండలం పైడూరుపాడులో ఓ యువకుడు వరద నీటిలో గల్లంతయ్యాడు వరద ప్రభావిత ప్రాంతాల్లో కొన్ని పశు వులు, కుక్కలు, కోళ్ల జాడ తెలియడం లేదు. ప్రజలు ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుర్గగుడి, కొండపల్లి ఘాట్ రోడ్లలో కొండచరియలు విరిగిపడ్డాయి.

### సహాయక చర్యలు..ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

బుడమేరు వరద బాధితులకు తక్షణం సహాయక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని బుడమేరు వరద ప్రభావిత ప్రాంతంలో ఆదివారం సాయంత్రం ఆయన పర్యటించారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బోట్లో లైఫ్ జాకెట్ వేసుకుని ముంపు ప్రాంతాల ప్రజలను సందర్శించారు. ఆయనతోపాటు మంత్రులు కె.నారాయణ, కొల్లు రవీంద్ర, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఉన్నారు. ముందుగా ఆయన విజయవాడ కనకదుర్గ వారధి వద్ద కృష్ణా నది వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్‌కు వచ్చారు. బుడమేరు మునక ప్రాంతంలో చేపట్టాల్సిన సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడతూ ఎన్నడూలేని విధంగా విజయవాడను బుడమేరు ముంచెత్తిందన్నారు. బుడమేరులో ఊహించని స్థాయి వరదతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు. బాధితులందరినీ ఆదుకుంటామని చెప్పారు. పాలు, ఆహారం, నీళ్లు, కొవ్వొత్తులు, టార్చ్‌లు తక్షణం తెప్పించాలని అధికారులను ఆదేశించారు. లక్ష మందికి సరిపోయే ఆహారం సరఫరా చేయాలన్నారు. తక్షణం అందుబాటులో ఉన్న ప్యాక్డ్ ఫుడ్‌ను బాధితులకు సరఫరా చేయాలని సూచించారు.

# ఆందోళన వద్దు..ఆదుకుంటాం

(మొదటి తరువాయి)

వరద పరిస్థితులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్లు, డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులతో సమీక్షించారు. సోమవారం కూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఖమ్మం. కొత్తగూడెం. వరంగల్. సూర్యాపేట. నల్లగొండ. హైదరాబాద్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై అధికారులనడిగి తెలుసుకున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను అప్రమత్తం చేశారు. వరద ముప్పు ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, అవసరమైన ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని చెప్పారు. రెస్క్యూటీమ్‌లు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అవసరమైతే రక్షణ చర్యలకు హెలికాప్టర్లు వినియోగించాలని ఆదేశించారు. విపత్తుల నిర్వహణ విభాగం అధికారులు, సిబ్బంది 24 గంటల పాటు సచివాలయంలో అందుబాటులో ఉండాలన్నారు. విద్యుత్, తాగునీరు, రాకపోకలకు అంతరాయాలు కలుగుకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గోదావరీ, కృష్ణా నదులతో పాటు పలు వాగుల ద్వారా



వచ్చే వరద వల్ల రాష్ట్రంలోని అన్ని చెరువులు నిండు కుండను తలపిస్తున్న నేపథ్యంలో గండ్లు పడకుండా ముందు జాగ్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బందికి సెలవుల మంజూరు రద్దు చేయాలని చీఫ్ సెక్రెటరీని ఆదేశించారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని కలెక్టర్లకు సూచించారు. సోమవారం సాయంత్రం వరకు ప్రజలు బయటికి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వరద సహాయక చర్యల్లో భాగస్వామ్యమై ప్రజలకు అండగా నిలవాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ డా. జితేందర్, మున్సిపల్, వైద్య ఆరోగ్య, నీటి పారుదల, రెవిన్యూ, డిజాస్టర్ మేనేజ్మెంట్, జీహెచ్ఎంసీ, జలమండలి, ట్రాన్స్కో తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కంటతడి పెట్టిన మంత్రి వరద పరిస్థితిపై కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సచివాలయంలో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ భావోధ్వేగానికి లోనై కంటతడి పెట్టుకున్నారు. భారీ వర్షాలకు తన నియోజకవర్గానికి చెందిన యాకూబ్, ఆయన భార్య సైదా వరదల్లో కొట్టుకొనిపోయారని చెప్పారు. ఆదివారం ఉదయం నుంచి ఆ కుటుంబాన్ని రక్షించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదన్నారు. ”నేవీ, ఎయిర్ ఫోర్స్‌తో పాటు హకీంపేటలోని పలు హెలికాప్టర్‌లను సంఘటనా స్థలానికి పంపేందుకు ప్రయత్నించాను. భారీ వర్షాలకు హెలికాప్టర్లు టేక్-ఆఫ్ కావడం కష్టమన్న సమాధానం వచ్చింది. మరోవైపు యాకూబ్‌తో పాటు ఆయన భార్య సైదాతో నిరంతరం మాట్లాడుతూ ధైర్యం చెప్తూనే ఉన్నాను. విపత్తు నివారణ బృందాలను పంపడం జరిగింది. ఈ లోపే భారీ వరద పోటెత్తడంతో వారున్న ఇంటిగోడ కూలి వరదలో కొట్టుకుపోయారు. అయినప్పటికీ వారి కొడుకు షరీఫ్‌ను రక్షించగలిగాం” అంటూ మంత్రి పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

(మొదటి తరువాయి)

ఇండిగో విమానం జబల్‌పూర్ ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరింది. దాదాపు 9 గంటల ప్రాంతంలో ఓ ప్రయాణికుడు టాయిలెట్‌లోకి వెళ్లగా కమోడ్ సీటుపై ఒక పేపర్ కన్పించింది.

# రేవంత్‌రెడ్డికి మోడీ ఫోన్



(మొదటి తరువాయి)

యంత్రాంగాన్ని ప్రధాని అభినందించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో సేవలు అందించే హెలికాప్టర్లను పంపిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం తరపున అవసరమైన సాయాన్ని అందిస్తామన్న చెప్పారు.

## వరద సహాయక చర్యల్లో పోలీస్ శాఖ

(మొదటి తరువాయి)

తరలించడంలో చొరవ తీసుకుంటున్నారు. మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు స్థానికుల సహకారంతో పోలీసులు ఆహారం, మంచినీటి వసతి ఏర్పాటు చూశారు. సూర్యాపేట జిల్లా కోదాడలోని శ్రీరంగాపురం వద్ద అర్ధరాత్రి 3 బస్సుల్లో చిక్కుకున్న ప్రయాణికులను పోలీసులు రక్షించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ వ్యక్తి వాగులో కొట్టుకుపోతుండగా హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుల్ రాములు ధైర్యంగా వెళ్లి అతన్ని రక్షించారు. జిగిత్యాల జిల్లాలోని మల్యాల-పెగ్దపల్లి రోడ్డుకు అక్కడి పోలీసులు మరమ్మతులు చేశారు. వరంగల్ జిల్లాలో సీపీ అంబర్ కిశోర్‌ఝా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఐపీఎస్ రోహిత్ రాజు, నల్లగొండ ఎస్పీ శరత్ చంద్రపవార్, ఖమ్మం జిల్లాలో సీపీ సునీల్ దత్, సిద్దిపేట పోలీస్ కమిషనర్ బీ అనురాధ ఆయా జిల్లాల పరిధిలో వరద సహాయక చర్యలను పర్యవేక్షించారు. మహబూబ్‌బాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో పోలీసుల కృషిని ఎక్స్ వేదికగా డీజీపీ జితేందర్ కొనియాడారు.

# హసీనాను అప్పగించండి

(మొదటి తరువాయి)

సందర్భంగా షేర్-ఎ- బంగ్లా నగర్‌లోని జియావుల్ రహ్మాన్ సమాధి వద్ద నివాళు లర్పించిన అనంతరం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ, భారత్‌తో బలమైన సంబంధాలను తమ పార్టీ కోరుకుంటోందన్నారు. బంగ్లాదేశ్ గడ్డపై భారత్‌కు ముప్పు కలిగించే ఎలాంటి కార్యకలాపాలను బిఎన్‌పి ఎప్పటికీ అనుమతించదని ఆయన చెప్పారు. బిఎన్‌పి అధికారంలోకి వస్తే అదానీతో హసీనా ప్రభుత్వం కదుర్చుకున్న విద్యుత ఒప్పందాన్ని పునస్సమీక్షిస్తామని చెప్పారు. ఈ ఒప్పందం బంగ్లా దేశ్ ప్రజలపై తీవ్ర విద్యుత్ భారాలను మోపుతోందని, బంగ్లా ప్రజల్లో కూడా దీనిపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. అదే సమయంలో స్వేచ్ఛామార్కెట్ ఆర్థిక సంస్కరణలను తాము విస్తృతంగా అమలు చేస్తామన్నారు. హసీనాకు ఆశ్రయం కల్పించడం ద్వారా భారత్ బంగ్లా దేశ్ ప్రజల మనోభావాలను అర్థం చేసుకోవడంలో విఫలమైందని అలంగీర్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీల భద్రత గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు ఇది తమ అంతర్గత విషయం అన్నారు. హిందువులపై దాడులకు సంబంధించిన వార్తలు కచ్చితమైనవి కావన్నారు. వీటిలో చాలా ఘటనలు మత పరంగా జరిగినవి కావు, కేవలం రాజకీయ ప్రేరేపితమైనవి మాత్రమేనని ఆయన సెలవిచ్చారు. హసీనాను బంగ్లాదేశ్‌కు తిరిగి అప్పగించకపోతే భారత్‌తో సంబంధాలు మరింత క్షీణిస్తాయని ఆయన హెచ్చరించారు. హసీనా , ఆమె పాలనలో చోటు చేసుకున్న నేరాలు, అవినీతికి బంగ్లాదేశ్ చట్టాల ప్రకారం ఆమె విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుంది. దీనిని ప్రారంభించాలంటే అమెను బంగ్లాదేశ్‌కు తిరిగి అప్పగించేందుకు భారత్ చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అసాధారణమైన ప్రభుత్వ వ్యఈతిరేక నిరసనలు ఆగస్టు5న పతాక స్థాయికి చేరుకోవడంతో ప్రధాని హసీనా తన పదవికి రాజీనామా చేసి దేశం వీడి భారత్‌కు పారిపోయారు.

## లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి

### సిద్దిపేట



భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. మార్కెట్‌యార్డు, నాగారం రోడ్లలో వర్షపు నీరు ఉప్పొంగి లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలోకి చేరడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇండ్లలోకి చేరిన నీటిని వెంటనే తొలిగించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హైవే పనులు పూర్తయితే పట్టణంలో వరద ప్రభావం ఉండదని, త్వరలోనే హైవే పనులు పూర్తి చేసేలా అధికారులతో మాట్లాడామన్నారు. కోహెడ మండలం రామచంద్రాపూర్‌కు చెందిన చెందిన కనుకారెడ్డి ఆవుల కోసం వెళ్లి కెనాల్‌లో పడి మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పారు. కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

### అధికారులు అప్రమత్తంగా ఉండాలి : మంత్రి

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా, మండల అధికారు లు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచి ంచారు. కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు గ్రామ స్థాయిలోని పరిస్థితులపై సమీక్షించాలని ఒక ప్రకటనలో ఆదేశించారు. ఇబ్బందుల ఎదురైతే సిద్దిపేట కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌లోని 08457230 000టోల్ ఫ్రీ నంబరుకు సంప్రదించాలని మంత్రి సూచించారు.

# శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో భాగస్వాములవ్వండి

-ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పర్వతం శ్రీనివాసచారి పిలుపు




ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్ ప్రతినిధి

విశ్వ సృష్టికర్త శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం ఈ నెల 17న మంగళవారం ఉదయం 8 గంటలకు రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సౌజన్యంతో ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఎల్బీనగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సోదరులందరూ భారీ సంఖ్యలో విచ్చేసి భాగస్వామ్యులై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పర్వతం శ్రీనివాస చారి పిలుపునిచ్చారు.ఆదివారం ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గౌరవ అధ్యక్షులు నాగోజు రామాచారి, ప్రధాన కార్యదర్శి ఆందోజు శ్రీనివాస చారి, కోశాధికారి పోలోజు రమేష్ చారి, ప్రచార కార్యదర్శి దార్ల శ్రీనివాస చారి లతో కలిసి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల ప్రత్యక్ష దైవం శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడి యజ్ఞ మహోత్సవాన్ని ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహించడం జరుగుతుందని,గత సంవత్సరం కంటే మరింత ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నూతన యజ్ఞ కమిటీ సభ్యులు ఉత్సాహంతో పని చేస్తున్నారన్నారు.పవిత్ర దైవ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సోదరులందరూ పాల్గొని పుణ్యఫలం పొందాలని సూచించారు.యజ్ఞ కమిటీ అధ్యక్షులు మల్లోజు నరేష్ చారి, ప్రధాన కార్యదర్శి నా రోజు కొండల చారి, కోశాధికారి చెన్నోజు సింహాద్రి చారి, ప్రచార కార్యదర్శులు పసునూరి నరసింహ చారి, దేవరకొండ షణ్ముఖ చారి లు యజ్ఞ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని,ఈ సందర్భంగా యజ్ఞ కమిటీకి ఆయన అభినందనలు తెలియజేశారు.

# బీసీ సంఘాలు చలో ఎంజీఎం





-ఆలిండియా ఓబీసీ జాక్ పిలుపు

ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్

కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం గత వారం రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న చాపర్తి కుమార్ గడ్క్ కు సంఘీభావం తెలపడం కోసం బీసీ కుల, ప్రజా సంఘాల వారు సోమవారం ఉదయం 11 గంటలకు హనుమకొండ జిల్లా కేంద్రం , అంబేద్కర్ సెంటర్ నుండి ఎంజీఎం వరకు పాదయాత్రగా వెళ్లాలని నిర్ణయించడం జరిగింది. ఆలిండియా ఓబీసీ జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజ గారి అధ్యక్షతన శనివారం కుమార్ పెల్లిలో సమావేశంలో బీసీ సంఘాలు పాల్గొని నిర్ణయించడం అయినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆలిండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ దీర్ఘకాలిక లక్ష్యమైన బహుజన రాజ్యాధికారం కోసం పోరాడుతూనే తాత్కాలిక సమస్యలపై బీసీ కుల, ప్రజాసంఘాలు ఐక్యంగా పోరాటం చేయాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో పొందుపరిచిన బీసీ కుల జనగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం బాట అమలు కోసం గత వారం రోజులుగా బీసీ ఉద్యమ నాయకులు బత్తుల సిద్దేశ్వర, జక్కానీ సంజయ్, చాపర్తి కుమార్ గాడ్గే ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం కూడా స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు ఎంజీఎంలో నిరాహార దీక్ష కొనసాగిస్తున్న చాపర్తి కుమార్ గాడ్గే కు సంఘీభావం తెలపడం కోసం బీసీలు పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సోమ రామ్మూర్తి, రాచకొండ ప్రవీణ్,దూడల సాంబయ్య , గొల్లపల్లి వీరస్వామి, తాడిశెట్టి క్రాంతి కుమార్ , నలుబాల రవికుమార్ ,నారాయణగిరి రాజు, సుందర్ రామ్, పెద్దోజి వెంకట చారి సింగారపు అరుణ, తాటికొండ సద్గుణ , ఐతారం నగేష్ , కోడిపాక దేవిక ,కర్ర చంద్రశేఖర్ నలుబోలా అమర్, మూగల రఘువీర్, అనిశెట్టి సాయి తేజ, కుండి కృష్ణ గౌడ్, నలుబోలా సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంఘాలకు పూర్తి మద్దతు తెలుపుతుందని తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సుమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి ఒక ప్రకటనలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలు జెయిస్తున్న** పోరాటంలో అమర నిరాహార దీక్ష చేస్తున్న బిసి నాయకులకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నానని ఒక ప్రకటనలో తెలిపారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి,

## స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా ఉన్నంతకాలం జనగామ ప్రజల ఇబ్బందులు తొలిగిపోవు

-యాసారపు కరుణాకర్



ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్

గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ఈ రోజు జనగామ హుస్నాబాద్ రోడ్డు మీద గానుగు పహాడ్ కల్వర్టు వద్ద ఉన్న ప్రత్యామ్నాయ రోడ్డు తెగిపోయిందని దీనితో కల్వర్టు మీద వంతెన నిర్మించే వరకు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని దీనికి ప్రజా ప్రతినిధులు, అధికారులు పూర్తి బాధ్యత వహించాలని గత ఐదు సంవత్సరాలు నుండి వర్షాకాలంలో ఇదే సమస్య పునరావృతం అవుతున్న కూడా ప్రజా ప్రతినిధులకు, ఉన్నతాధికారులకు, దున్నపోతు మీద వాన పడినట్టు తయ్యారు అయినది అన్నారు. వర్షాలు పడ్డప్పుడు తూతూ మంత్రం చర్యలు తీసుకొని శాశ్వత పరిష్కారం చూపే పనులను పట్టించుకోకపోవడం వల్ల ఈరోజు ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని జనగామ కాంటెస్ట్ ఎమ్మెల్యే, జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసారపు కరుణాకర్ దుయ్యబట్టారు. గతంలో అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, రాజకీయ నాయకులకు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏ రోజు కూడా రివ్యూ మీటింగ్ పెట్టకుండా అభివృద్ధిని గాలికి వదిలేసారని వంతెన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని అన్నారు.జనగామ నియోజకవర్గంలో స్థానికేతరులు ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత నియోజకవర్గాన్ని గాలికి వదిలి వ్యాపారాలు,ప్రభుత్వ భూములను, చెరువులను, కుంటలను కబ్జాలు చేసి కాలేజీలు, ఆసుపత్రులు కట్టడం మీద ఉన్న శ్రద్ధ నియోజకవర్గ మీద లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. స్థానికేతరులు ఎమ్మెల్యే గా గెలవడం వల్ల జనగామ అభివృద్ధి ఆమడ దూరం లో నిలిచిపోయింది అన్నారు. ఈ వర్షాకాలం గ్రామాలలో దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజలు డెంగ్యూ, మలేరియా విష జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు.

## భారీ వర్షానికి కొట్టుకుపోయిన రహదారి...



ప్రజా స్వేచ్ఛ జనగామ

జనగామ జిల్లా కేంద్రం నుండి హుస్నాబాద్ వైపు వెళ్లే రహదారి గానుగుపహాడ్ వద్ద వరద తాకిడికి కొట్టుకు పోయినా సంఘటాన చోటుచేసుకుంది .అతిగా కురుస్తున్న భారీ వర్షానికి పైనుండి వస్తున్న వరదకి రోడ్డు మొత్తం కొట్టుకుపోవడం జరిగిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు బయటికి రావద్దని అదికారులు కోరుతున్నారు.జనగామ హుస్నాబాద్ ఇరువైపులా భారీగా రాకపోకలు నిలిచిపోయాయి.

## వరద కాలువలకు ప్రత్యేక నిధులు కేటాయించండి

-వనపర్తి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్



ప్రజా స్వేచ్ఛ వనపర్తి సెప్టెంబర్ ఒకటి

గత రెండు రోజులుగా వనపర్తిలో కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలైన జంగిడి పురం, న్యూటన్ కాలనీ,రాజీవ్ గృహకల్ప, వెంగళరావు కాలనీలు జలమయమయ్యాయి. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీధర్ మున్సిపల్ సిబ్బందిని అప్రమత్తం చేసి నిలిచిన నీటిని డ్రైనేజీల ద్వారా పంపించి ప్రజల ఇబ్బందులను తొలగించారు. ప్రభుత్వం వరద కాలువలకు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజల ఇబ్బందులను తొలగించాలన్నారు.

# చెరువులు, కుంటలకు జలకళ

-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-సర్పంచుల సంఘం వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్



వనపర్తి సెప్టెంబర్ 1 ప్రజా స్వేచ్ఛ

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలతో వనపర్తి నియోజక వర్గంలోని చెరువులు కుంటలు జలకళను సంతరించుకున్నాయని, ఇది రైతాంగానికి ఎంతో శుభ పరిణామం అని సర్పంచ్ ల సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్ అన్నారు.ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు చెరువులను సందర్శించడానికి ఆసక్తి చూపుతుంటారని ఈ సందర్భంగా అప్రమత్తంగా ఉండకపోతే ప్రమాదాలు సంభవిస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా చేపలు పట్టేందుకు యువకులు చెరువులకుంటల చుట్టు ఈ వర్షాల సమయంలో అక్కడ ఉండొద్దని తెలిపారు. ప్రైవేటు మరియు ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటికీ సోమవారం సెలవుదినంగా ప్రభుత్వం ప్రకటించిందని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎవరు అనవసరంగా బయటికి వెళ్ళకూడదని తెలిపారు. చెరువులను కుంటలను సందర్శించడానికి ఇది సరైన సమయం కాదని వాగులు వంకల జోలికి వెళ్లకూడదని, పాత ఇళ్లలో ఉంటున్నవారు వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని ఆవుల చంద్రశేఖర్ పేర్కొన్నారు. చెరువులు, కుంటలు తెగే అవకాశాలు ఉన్న చెరువుల సమీపంలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఇటీవల కాలంలో సరైన వర్షాలు లేక చెరువులు, కుంటలు కళావిహీనంగా మారాయని ప్రస్తుతం నియోజకవర్గంలో చెరువు కుంటలకు,వాగులు వంకలకు జలకల సంతరించుకుందని.. ఇది శుభ పరిణామం అంటూ ఆనందం వ్యక్తం చేశారు.

### బాధితులకు చేయూతనిచ్చిన

# దేవిలాల్ హరిలాల్



ప్రజా స్వేచ్ఛ న్యూస్ -నర్సింహులపేట

నర్సింహులపేట మండలం పెద్ద నాగారం కొత్త తండా నివాసి భూక్యా ఈరు -భూక్యా సిన్మా భారీ వర్షానికి ఇంటి గోడ కూలీ భాధితులు ఇబ్బంది పడుతున్నారు ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు భూక్యా దేవీలాల్,హరిలాల్ తక్షణమే స్పందించి వారి కుంటుంబాని మనో ధైర్యం కల్పించి తాత్కాలికంగా పునరావాసం ఏర్పాటు చేసుకోవడం కోసం ఇనుప రేకులు ఇప్పిచడం జరిగింది, అందుకు భాధిత కుటుంబం సభ్యులు ఈ సమయంలో అండగ ఉన్న దేవీలాల్ హరిలాల్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలెవరూ ఆందోళన చెందొద్దు

### -అందరికి అండగా ఉంటా..

### ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/ పాలకుర్తి :



భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఆదివారం ఉదయం నుండి పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి పర్యటించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ మండలాలలోని పలు ప్రాంతాలను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి పరిశీలించి,అధికారులను అప్రమత్తం చేశారు.కొడకండ్ల మండలంలో పలు ప్రాంతాలను ఎమ్మెల్యే పర్యటించారు.అదే విదంగా దేవురుప్పల మండలం లో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దేవరుప్పుల మండల పరిధిలో ఉన్న వాగు ఉతృతంగా ప్రవహిస్తూ ఉండడంతో కడవెండి గ్రామ సమీపంలో ఉన్న వాగు వద్ద గొర్రెలను కాస్తున్న గొర్రెల కాపరులు ఒక్కసారిగా వాగు ఉధృతం పెరగడంతో ప్రమాదవశాత్తు వాగులో జారిపడ్డ గొర్రెల కాపరులు ఉప్పుల చంద్రయ్య,మహ్మద్ అంకుష్.గొర్రెల కాపరులను గ్రామస్తులు కాపాడారు.మధ్యలోనే ఇరుక్కుపోయి వాగులోనే 80 గొర్రెలు కొట్టుకుపోయాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట.. మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, పార్టీ శ్రేణులు, తదితరులు, ఉన్నారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### -ఎంపీడీవో పి.కరుణాకర్ రావు...



ప్రజా స్వేచ్ఛ



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలనిఎంపీడీవో పి.కరుణాకర్ రావు సూచించారు. ఆదివారం అడవిదేవులపల్లి మండల పరిధిలోని గిరిజన బాలుర వసతి గృహాన్ని సందర్శించి,వంట గదిని పరిశీలించారు.అనంతరం గ్రామ పరిధిలోని అలుగు కాలువకు ఏమైనా ప్రమాదం పొంచి ఉందా అని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ భారీ వర్షాల దృష్ట్యా మండలంలో అందరూ పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ఉండి పారిశుద్ధ్య పనులు చేయించడం తోపాటు గ్రామ ప్రజలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లా కుండా ముందస్తూ చర్యలు తీసుకొనుటకు అందుబాటులో ఉండాలని సూచించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.వీరితో పాటు ఎంపీ ఓ ఎండి మోహసీన్ బిన్ అహ్మద్ , ఎంపీడీవో కార్యాలయ సూపరిడెంట్ అమిర్,హాస్టల్

# సోమవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు?



ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న ఈ నేపథ్యంలో.. ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు సెలవు ప్రకటించింది. సెప్టెంబర్ 2 సోమవారం నాడు సెలవు ప్రకటిస్తూ.. నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తొలుత హైదరాబాద్ నగరంలోని విద్యా సంస్థలకే సెలవు ప్రకటించింది. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పరిస్థితిని పరిగణలోకి తీసుకొని.. రాష్ట్ర వ్యాప్తంగా సెలవు ప్రకటించింది.

**తెలంగాణ వ్యాప్తంగా దంచికొడుతున్న వర్షాలు..**

రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్నాయి. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. కనీసం కాలు బయటపెట్టలేని పరిస్థితి నెలకొంది. భారీ వర్షాల నేపథ్యంలో.. అన్ని శాఖల అధికారులు అలెర్ట్ అయ్యారు. ముఖ్యంగా రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్, వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, సూర్యాపేట, నల్గొండ, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి.

**-దీంతో కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు.**



**-సీఎం రేవంత్ రెడ్డి అత్యవసర సమీక్ష..**

రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. తాజా పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం అత్యవసర సమీక్ష నిర్వహించారు. మంత్రులు భట్టి, ఉత్తమ్, పొంగులేటి, తుమ్మల, దామోదర రాజనర్సింహ, జూపల్లి తదితరులతో ఫోన్లో రివ్యూ చేసి అప్రమత్తం చేశారు. సీఎస్, డీజీపీ, మున్సిపల్, కరెంట్, పంచాయతీ రాజ్, హైడ్రా, ఇరిగేషన్ అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని టెలి కాన్ఫరెన్స్ లో ఆదేశించారు...

**-సీఎం రేవంత్ రెడ్డి అత్యవసర సమీక్ష సమావేశం**

తెలంగాణ రాష్ట్రంలో రెండు మూడు రోజులుగా ఎడతెరి పి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై సీఎం రేవంత్ రెడ్డి,ఈరోజు అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్లు, ఎస్పీలు, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు 24 గంటలు క్షేత్రస్థాయిలో పర్యటించాలి. అధికారులు సెలవులు పెట్టొద్దు. అన్నారు అత్యవసర విభాగాల అధికారులు క్షేత్రస్థాయి సమాచారాన్ని ఎప్పటిక ప్పుడు సీఎంఓకు అందిం చాలి' అని ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, తుమ్మల, దామోదర రాజనర్సింహ, జూపల్లి తదితరులతో టెలికాన్ఫనెన్స్ లో రివ్యూ చేసి అప్రమత్తం చేశారు...



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి,

-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి తెలియజేయడం ఏమిటంటే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణలో భారీ వర్షం పడుతున్న సందర్భంలో సోమవారం నాడు స్కూల్ పిల్లలకు సెలవు ఇవ్వడం జరిగింది అంతేకాకుండా ఉన్నంత అధికారులకు అన్ని డిపార్ట్మెంట్ అధికారులకు అప్రమత్తం చేసినారు ఈ ఆపదున్న వెంటనే ప్రజలకును ఆదుకోవాలని తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి ఒక ప్రకటనలో తెలియజేస్తూ ముఖ్య రేవంత్ రెడ్డి గారికి కోరడం జరిగింది అంతేకాకుండా ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా ఎమ్మెల్యేలు అధికారులు ఆర్మీ సిబ్బంది వెంటనే చర్యలు తీసుకోవాలని మన తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ఇంటర్వ్యూలో క ఒక పత్రికలో మన రాష్ట్ర గవర్నమెంట్ కి ఒక సలహా ఇవ్వడం జరిగింది మన తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి

# భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున నేడు విద్యాసంస్థలకు సెలవు

### -యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెడంగే

ప్రజా స్వేచ్ఛ ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీ నుండి అతి భారీ భారీ వర్షాలు కురుస్తున్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు నేడు 2వ తేదీ సోమవారం నాడు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జెండగే ఆదివారం రోజు ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా ఈ ఆదేశాలను పాటించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో విద్యా సంస్థలకు ముందస్తుగానే సోమవారం సెలవు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలెవరూ అత్యవసర పనులు ఉంటేనే తప్ప బయటకి రావద్దని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం కారణంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిందని, దీనితో జిల్లా యంత్రాంగం పోలీస్, రెవిన్యూ, పంచాయతిరాజ్, మున్సిపల్, నీటిపారుదల శాఖ, విద్యుత్, ఆర్ అండ్ బి, వైద్య, ఆరోగ్య శాఖ వంటి కీలక అత్యవసర



విభాగాలను అప్రమతం చేసి పరిస్థితులను జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర సమీక్ష జరుపుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మండల స్థాయిలో తాసిల్దారుల నేతృత్వంలో అన్ని విభాగాలు భారీ వర్ష పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రానున్న భారీ నుంచి అతి భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడం జరిగిందని, సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేయడం జరిగిందని తెలిపారు. ఎడతెరపిలేని వర్షాల కారణంగా మట్టి మిద్దెలు, ఇల్లు కూలే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్ని వసతులు గల పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ఫార్మర్స్, కూలే ప్రమాదం ఉన్న చెట్లకు దూరంగా ఉండాలిని, లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, ఎగువన భారీ వర్షాల కారణంగా హుస్సేన్ సాగర్, ఉస్మాన్ సాగర్ మరియు హిమాయత్ సాగర్ జలాశయాల గేట్లు ఎత్తి మరింత నీరు మూసి నది కిందికి వదిలే అవకాశం ఉందని, కాబట్టి మూసి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేటకు ఎవరూ వెళ్లకూడదని కోరారు. వాగులు, వంకలు, మూసి నదిపై గల కాజువేలు, లో లెవెల్ బ్రిడ్జ్ లను ద్విచక్ర వాహనలతో గానీ, బస్సులో గాని దాటడం వంటివి చేయవద్దని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలు నాలాలు, చెరువులు, లోతట్టు ప్రాంతాల చెంతకు వెళ్లవద్దని, వాహనదారులు, పాదచారులు రోడ్డుపై వెళ్ళేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉంటూ అనవసరంగా వారిని బయటకు పంపించకూడదని అన్నారు. ఇంట్లోనే ఉండండి. జాగ్రత్తగా ఉండండి అని కోరారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే మండల స్థాయిలో స్థానిక తాసిల్దారుని, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08685 293312 వినియోగించాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో ప్రజలను కోరారు.

# భారత దేశం కళలను కాపాడు కోవాల్సిన బాద్యత ప్రతీ ఒక్కరి పై ఉంది

### -ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 1

భారతదేశ కళలను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. శివతాండ వం ఐసిఎండిఏ ద్వారా ఆన్ లై న్ లో నిర్వహించిన నృత్య పో టీలను ఆదిలాబాద్ లోని బాల కేంద్రంలో ఆదివారం సాయం త్రం



నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథి గా హాజరై పోటీలను ప్రారంభిం చి వీక్షించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కళ ల పట్ల మాస్టర్ మిట్టురవి చేస్తు న్న కృషిని అభినందించారు. బాలకేంద్రం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొ న్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న పాలేరు చెరువు

**-ఖమ్మం సూర్యాపేట రహదారి మూసివేత**



ప్రజా స్వేచ్ఛ/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం పాలేరు: గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భీకరమైన వర్షాలకు ఖమ్మం జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించింది.ఈ నేపథ్యంలో పాలేరు,ఇంకా ఖమ్మం ఇతర గ్రామాలనుండి ఖమ్మానికి ఖమ్మం నుండి సూర్యాపేటకు రహదారులు అధికారులు మూసివేశారు. పాలేరు చెరువు నుండి ఉధృతంగా నీరు ప్రవహించటంతో ఖమ్మం నుండి సూర్యాపేటకు ఎలాంటి వాహనాలు వెళ్లకుండా అధికారులు రోడ్డు మూయించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## నేటి ప్రజావాణి రద్దు

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/వరంగల్: సోమవారం సెప్టెంబర్ 2వ తేదీన కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని భారీ వర్షాల నేపథ్యంలో రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదివారం ప్రకటనలో తెలిపారు.జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని గమనించి జిల్లా నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని, కలెక్టర్ ప్రకటన లో తెలిపారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఎస్సై రాజ్ కుమార్

**-భాధిత కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం.**



పినపాక ప్రజా స్వేచ్ఛ మండలంలోని తోగ్గూడెం పంచాయితీ గోపాలరావు పేట గ్రామానికి చెందిన వృద్ధ దంపతులైన అంకతి సోమయ్య లచ్చమ్మ లు గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు శనివారం అర్ధరాత్రి సమయం లో కురిసిన వర్ష భీభత్సానికి వారి పూరి ఇల్లు పూర్తిగా నేల మట్టమయ్యింది. దీంతో బియ్యం నిత్యవసరాలు పూర్తిగా తడిసి ముద్ద కావడంతో సర్వం కోల్పోయిన వృద్ధ దంపతులు ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఏడూళ్ల బయ్యారం ఎస్ఐ రాజకుమార్ భాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధికార యంత్రాంగానికి "ప్రజలు సహకరించాలి"

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి /వరంగల్: అతి భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ప్రజలు అధికార యంత్రాంగానికి సంపూర్ణంగా సహకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు.ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య,అదనపు కలెక్టర్ సంధ్యారాణి వరంగల్ నగరంలోని ఎన్టీఆర్ నగర్, ఏనుమాముల మార్కెట్ రోడ్ చాకలి ఐలమ్మ నగర్ లలో జలమయమైన లోతట్టు ప్రాంతాలను సందర్శించారు.ఈ సందర్భంగా ప్రజలకు మరో రెండు రోజులు భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని వారికి వివరించి, ఇండ్లు ఖాళీ చేసి సమీప పునరావాస కేంద్రాలను వెళ్లాలని కోరారు. పునరావాస కేంద్రాల్లో ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆదివారం సాయంత్రం వరకు పునరావాస కేంద్రాలకు తెరలించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక తహశీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు.ఏనుమాముల మార్కెట్ ప్రధాన రహదారి లో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీటి ప్రవాహాన్ని గమనించిన కలెక్టర్ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఈస్ట్ జోన్ డిఎస్పి కి చారవాణిలో సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల పరిస్థితులలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని తెలిపారు.అతి భారీ వర్షాల నేపద్యంలో అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని రోడ్లపై వరద నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు జిడబ్ల్యూఎంసీ సిబ్బంది క్లియర్ చేయాలని, విద్యుత్ సరఫరా త్రాగునీటి సరఫరా ఎప్పటికప్పుడు పునరుద్ధరణ చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పలు కాలనీలను సందర్శించిన

**-జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణి**



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి /వరంగల్ : జిల్లాలో భారీ వర్ష ప్రభావం వలన ఎన్ఎన్ నగర్, బిఆర్ నగర్, సాయి గణేష్ నగర్, సుందరయ్య నగర్, వివేకానంద కాలనీలను ఆదివారం జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణి సందర్శించి, కాలని వాసులతో మాట్లాడి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కాలనీ వాసులకు సూచించారు.ఇళ్లలోకి వరద నీరు వచ్చిన వారు మరియు ముంపు పొంచి ఉన్న ప్రాంతాలలో నివసిస్తున్న వారు తప్పనిసరిగా పునరావాసా కేంద్రాలలో ఉండాలని తెలిపారు.గర్భిణీ స్త్రీలు ,వృద్ధులు మరియు చిన్నపిల్లలు తప్పనిసరిగా ముందస్తుగానే పునరావాసకేంద్రాలలో ఉండాలని తెలిపారు. అదే విధంగా ,ఏదైనా ఎమర్జెన్సీ ఉన్నచో కలెక్టర్ కార్యాలయంలో ని కాల్ సెంటర్ నెంబర్ కి 9154252936 , టోల్ ఫ్రీ నెంబర్ 18004253424 కు కాల్ చేయవలెనని తెలిపారు. ఈసందర్శనలో తహసీల్దార్ ఇక్బాల్, మామునుర్ ఏసీపీ , సీ ఐ, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దెలకు గద్దర్ అవార్డు



పినపాక ప్రజా స్వేచ్ఛ తెలంగాణ ఉద్యమకారుడు,ప్రజా కళాకారుడు, సామాజిక గీతాల రచయిత, పినపాక మండలం ఏడుళ్ల బయ్యారానికి చెందిన బిటిపియస్ ఉద్యోగి సిద్దెల హుస్సేన్ కు గద్దర్ అవార్డు దక్కింది. ఉమ్మడి వరంగల్ జిల్లా తొర్రూర్ లో జరిగిన గిద్దె గళం గద్దర్ అవార్డ్స్ కార్యక్రమంలో, తెలంగాణ మలి దశ ఉద్యమంలో సిద్దెల హుస్సేన్, తన ఆటపాటతో, అమరుడు ప్రజాయుద్ధనౌక గద్దర్ వెంట, యావత్తు తెలంగాణ మొత్తం ప్రదర్శనలు ఇచ్చినందుకుగాను, తెలంగాణ ఉద్యమంలో తనదైన శైలిలో ఆటపాటతో, ప్రజలను ఉద్యమం వైపుకు నడిపించినందుకుగాను, అవార్డు అందజేయడం జరిగిందని గిద్దెగళం నిర్వాహకులు గిద్దె రాంనర్సయ్య పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీం చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం జరిగిందని సిద్దెల హుస్సేన్ తెలియజేశారు, ప్రతిష్టాత్మకమైన గద్దర్ అవార్డు రావడంతో, పినపాక మండల ప్రజలు అభిమానులు సిద్దెల హుస్సేన్ ను ప్రశంసించారు.

## ఉగ్రరూపం దాల్చిన ఖమ్మం మున్నేరు వాగు

**-మున్నేరు వాగు సమీపంలో చిక్కుకున్న వందలాదిమంది**
**-కనీస సహాయ సహకారాలు అందించలేని ముగ్గురు మంత్రులు**
**-ముగ్గురు మంత్రులు ఉన్నా ప్రజలను ఆదుకోని వైనం**





ప్రజా స్వేచ్ఛ/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం సెప్టెంబర్ 1 రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాలకు ఖమ్మం వరదలతో అతలాకుతలం అయిపోయింది. మున్నేరు వాగు ఉగ్రరూపం దాల్చడంతో క్షణాల్లో ఇళ్లల్లోకి నీరు చొచ్చుక రావడంతో కొన్ని వందల కుటుంబాలు నీళ్లలో చిక్కుకుపోయి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. మున్నేరు వాగు సమీపంలో,ప్రకాశం నగర్, పంపింగ్ వెల్ రోడ్డు,పెద్దమ్మతల్లి గుడి సమీపంలో ఉన్న ఇళ్లల్లోకి నీళ్లు రావడంతో దిక్కుతోతని స్థితిలో ఉన్నారు.ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం ఇలాకాలో కనీసం పడవలు కానీ,డ్రోన్ కెమెరాతో కానీ,హెలికాప్టర్లతో కానీ ప్రజలు ఇటువంటి పరిస్థితుల్లో ఉన్నారని కూడా తెలుసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు.అధికారులకు సమాచారం ఇచ్చినా కూడా స్పందించకపోవడం సిగ్గుచేటు రాత్రి సమయం వరకు చాలా కుటుంబాలు చుట్టూ వరద సమీపిస్తున్న అక్కడ తలదాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రకాష్ నగర్ మున్నేరు వాగు మీద 9 మంది చిక్కుకొని పోయినప్పటికిని ముగ్గురు మంత్రులు ఎవరూ కూడా సహాయం చేయలేని పరిస్థితిలో ఉన్నారు.ఉదయం 8 గంటలకు 9 మంది మున్నేరు వాగు మీద చిక్కుకొనిపోతే రాత్రి 8 గంటల వరకు ఎలాంటి సహాయక చర్యలు చేయలేదని ప్రజలు ముగ్గురు మంత్రులపై నిప్పులు చేరుకుతున్నారు.అధికారులు,మంత్రులు సహాయక చర్యల్లో విఫలమయ్యారని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రైవేట్ గా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ప్రజలు భోజనాలు చేస్తున్నారు.

## మరుపురాని మహానేత

**-నేడు(సెప్టెంబర్ 02)మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి**




ప్రజా స్వేచ్ఛ ,ఆలేరు ఆర్సీ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఉచిత విధ్యుత్ ఫైల్ పై మొదటి సంతకం పెట్టి, రైతులకు 2 లక్షల ఋణ మాఫీ చేసి మాట తప్పం - మడమ తిప్పం అనే పదానికి నిర్వచనం ఇచ్చిన మహానుభావుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి. పేద విద్యార్థులు ఉన్నత విద్యను ఉచితంగా చదువుకునేలా ఫీజు రియంబర్స్మెంట్ ప్రవేశపెట్టిన విద్యా ప్రధాత. పేద వారికి పెద్ద జబ్బులు వస్తే ఇబ్బంది పడకుండా ఎంత పెద్ద జబ్బుకైనా, ఆపరేషన్ కైనా ప్రయివేట్ ఆసుపత్రులలో ఉచితంగా వైద్యం అందించాలనే లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్య శ్రీ ని ప్రవేశ పెట్టిన ప్రాణదాత డాక్టర్ వైఎస్సార్. రైతులకు, ప్రజలకు సాగునీరు, తాగునీటి కొరకు జలయజ్ఞం పేరుతో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రాణహిత చెవ్వేల ప్రాజెక్ట్ ను మొదలు పెట్టిన సుజల దాత. ఎన్నో ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ లు వేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపి, జంబో డి ఎస్సి ద్వారా 50 వేలకు పైచిలుకు టీచర్ పోస్టులను భర్తీ చేసిన లెజెండ్. మహిళల స్వయం ఉపాధి కొరకు పావలా వడ్డీ కే మహిళా సంఘాలకు రుణాలు అందచేసిన గొప్ప నాయకుడు.

## నేడు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలకు సెలవు.



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో.. ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు సెలవు ప్రకటించిందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిషెట్టి అన్నారు.సెప్టెంబర్ 2 సోమవారం నాడు సెలవు ప్రకటిస్తూ.. నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తొలుత హైదరాబాద్ నగరంలోని విద్యా సంస్థలకే సెలవు ప్రకటించింది. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పరిస్థితిని పరిగణలోకి తీసుకొని..రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలకు సెలవు ప్రకటించింది.ప్రభుత్వ ఉద్యోగులు తప్పకుండా విధులకు హాజరు కావాలని భారీ వరదల వలన ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచనలు జారీ చేయటం జరిగింది.

## ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్స్ ఇన్స్టాలేషన్



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

ఆదివారం నల్గొండ పట్టణంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 15 క్లబ్ లు ఇన్స్టాలేషన్ జరిగింది. సమాజానికి జ్ఞాన నైపుణ్యాలు అందించడానికి మరియు సమాజానికి సేవ చేయడానికి ఈ క్లబ్ లు ప్రారంభించడం జరిగిందని రీజినల్ ప్రెసిడెంట్ నూనె సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోను హాజరై మాట్లాడుతూ ఇన్ని క్లబ్బులు ఒకేసారి ఏర్పాటు చేయడం అభినందనీయమని సమాజాభివృద్ధి కోసం మనమంతా పాటు పడదాం, మన జ్ఞాన నైపుణ్యాలు పంచుతూ సమాజాభివృద్ధికి కృషి చేద్దామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి నేషనల్ సెక్రటరీ రామచంద్రుడు, లీగల్ ఇంచార్జ్ జానకిరామరాజు, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వెంకట్రావు, డైరెక్టర్లు డాక్టర్ మట్ట చెన్నయ్య గౌడ్, కోటా సరిత, కో ఆర్డినేటర్లు గూడూరు అంజిరెడ్డి, కోట్ల సాయి కిరణ్ కవిత మరియు 15 క్లబ్బుల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు ట్రెజరర్లు తదితరులు హాజరు కావడం జరిగింది.

## పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి





**-అమ్మవారికి బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన**
**-జక్కుల రమరవీందర్ యాదవ్ దంపతులు**

ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/కాజీపేట :

కాజీపేట పట్టణం 62వ డివిజన్ సోమిడిలో శ్రీశ్రీశ్రీపోచమ్మతల్లి బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రమరవీందర్ యాదవ్ దంపతులు అమ్మవారికి బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. కాజీపేట పట్టణ ప్రజలు, 62వ డివిజన్ సోమిడి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఎల్లవేళలా పోచమ్మతల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు కార్పొరేటర్ జక్కుల రమరవీందర్ యాదవ్ తెలిపారు. అనంతరం పోచమ్మతల్లి బోనాలపండుగకు విచ్చేసిన భక్తులకు పోచమ్మతల్లి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మెయిన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులు ఇతర సమస్యలను పట్టించుకోవద్దు

ప్రజా స్వేచ్ఛ

-ద్రౌపది స్వయంవరం సమయంలో అర్జునుడి లక్ష్యం చేప కన్నుపై మాత్రమే కేంద్రీకృతమైనట్టు సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థుల లక్ష్యం కూడా ఫలితం సాధించడమే కావాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

- ఏకాగ్రతతో ముందుకు వెళ్లాలని ఉద్బోధించారు.

-తెలంగాణ నుంచి సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన వారిలో అర్హులైన 135 మందికి ఆర్థిక సహాయంగా రాజీవ్ సివిల్స్ అభయ హస్తం కింద ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున ముఖ్యమంత్రి గారు చెక్కులను అందించారు. డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధిలో ముందున్నా సివిల్స్ సాధనలో బిహార్, రాజస్థాన్‌లతో పోల్చితే వెనుకబడి ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

-ప్రస్తుతం మెయిన్స్‌కు అర్హత సాధించిన వారికి రూ.లక్ష సాయం అందించామని, మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధిస్తే మరో రూ.లక్ష అందిస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు.

-ప్రభుత్వం ఇచ్చే లక్ష రూపాయలు పెద్ద మొత్తం కాకపోవచ్చుని, కానీ ఈ ప్రభుత్వం మీ వెనుక ఉందనే ఆత్మవిశ్వాసం కల్పించడానికి భరోసా ఇస్తున్నామని తెలిపారు.

-తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో సివిల్స్‌లో ఎంపికై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని సూచించారు. మీ ఎంపికలు మీ కుటుంబానికి, మీ ఊరుకు, మీ జిల్లాకే కాక తెలంగాణకు గర్వకారణమనే విషయం గుర్తుంచుకోవాలని అభ్యర్థులకు సూచించారు.

- గత ప్రభుత్వం దగ్గర డబ్బులున్నా ఇటువంటి పనులు ఏం చేయలేదని, ఇప్పటి ప్రజా ప్రభుత్వం మాత్రం విద్య, విశ్వవిద్యాలయాలు, ఉద్యోగ నియామకాలు, ఉపాధి కల్పన, రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి,**

- రైతుల రుణమాఫీ కోసం రూ. 31 వేల కోట్లు వెచ్చిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో “యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్”ను ఏర్పాటు చేస్తున్నామని, మెగా డీఎస్సీ ద్వారా పెద్ద ఎత్తున టీచర్లను నియమించి ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తున్నామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

- చదువులకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న ఆగధాన్ని పూడ్చేందుకు “యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ”ని ప్రారంభించామని, ఒలింపిక్స్ లో ఎక్కువ మెడల్స్ తెలంగాణ నుంచే సాధించేలా “యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా వచ్చే ఏడాది నుంచి ప్రారంభిస్తున్నట్టు సీఎం తెలిపారు.

-మరో రెండు వారాల్లో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు వీసీలను నియమిస్తామని, వర్సిటీల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను కూడా భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

- నిరుద్యోగుల బలిదానాలతో అధికారంలోకి వచ్చి, గడిచిన పదేండ్లు యువతను అడుగడుగునా మోసం చేసినవాళ్ళు ఇప్పుడు అధికారం కోల్పోయి మళ్ళీ యువతను రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్నారని, అలాంటి మోసకారుల పట్ల జాగ్రత్తగా ఉండాలని నిరుద్యోగులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రజా ప్రభుత్వంలో సీఎం నుంచి ఎమ్మెల్యే వరకు అందరూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, సమస్య ఏదైనా కలిసి చెప్పుకోవచ్చని అన్నారు.

-సింగరేణి సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందించే రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారిని, సింగరేణి సీఎండీ బలరాం నాయక్ గారిని ముఖ్యమంత్రిగారు అభినందించారు.

-ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, పొన్నం ప్రభాకర్ గారు, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు గారు, కోరం కనకయ్య గారు, మాలోత్ రాందాస్ నాయక్ గారు, మట్టా రాగమయి గారు, గండ్ర సత్యనారాయణరావు గారు, గడ్డం వివేక్ వెంకటస్వామి గారు, డాక్టర్ కవ్వంపల్లి సత్యానారాయణ గారు, ఖమ్మం, పెద్దపల్లి ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి గారు, గడ్డం వంశీ గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారు, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**-తెలంగాణ నుంచి సివిల్ మెయిన్స్ కు అర్హత సాధించిన వారిలో అర్హులైన 135 మందికి ఆర్థిక సహాయం రాజీవ్ సివిల్స్ అభయ హస్తం కింద ఒక్కొక్కరికి లక్ష చొప్పున ముఖ్యమంత్రి గారు చెప్పును అందించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో కార్యక్రమంలో మాట్లాడుతూ మన తెలంగాణ నుంచి సివిల్స్ కు మెయిన్స్ మంచిగా ప్రిపేర్ అయ్యి మంచి ఉద్యోగం సాధించాలని ఒక ప్రకటనలో తెలిపారని తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి రాష్ట్ర అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలియజేశారు**

## మృతురాలి కుటుంబ సభ్యులకు కాలనీవాసుల సహాయం



ప్రజా స్వేచ్ఛ ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన శబ్రిరు జయమ్మ దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు వంట సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గర్దాసు లింగయ్య, గట్టు అశోక్, వేముల నరసింహ, రచ్చ రమేష్ ,గంధ మల్ల రమేష్, మంద్ర మహేందర్ ,ఎద్దు సురేష్ , సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఆత్మకూరు(ఎం)ఎస్సై ఎస్ కృష్ణయ్య**




ప్రజా స్వేచ్ఛ ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల ఎస్సై ఎస్ కృష్ణయ్య పత్రికల వారితో మాట్లాడుతూ శనివారం సాయంత్రం నుండి వర్షాలు కురుస్తున్నందున, రాబోయే మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపి నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే పోలీస్ శాఖ వారికి వెంటనే తెలియజేయాలని తెలిపారు.

## కుటుంబ సమేతంగా దర్గాను సందర్శించిన

**-పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



ప్రజా స్వేచ్ఛ /కాజీపేట్

కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కుటుంబ సమేతంగా సయ్యద్ షా అఫ్జల్ బీయాబానీ దర్గాను సందర్శించి, ప్రత్యేక ప్రార్ధనలు చేశారు . ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి సజ్జాద్ నాషిన్ అల్ మారుఫ్ ఖుస్రో పాషా ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

ప్రజా స్వేచ్ఛ ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ప్రజలు అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున వాతావరణ శాఖ భారీ వర్షాల కురుస్తాయన్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర,యాదాద్రి భువనగిరి జిల్లా,ఆలేరు నియోజక వర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సూచించారు. ఇంకా రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని తెలిపారు. గ్రామాలలో పాత ఇండ్లు, గుడిసెలు, శిధిలావస్తలో ఉండే నివాసాలలో ఉండే ప్రజలు మరింత



అప్రమత్తంగా ఉండాలని సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని గ్రామాలలో పెద్దలు తమ పిల్లలను చెరువులు, కుంటలు, వాగుల వద్దకు వెళ్లకుండా చూడాలని వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలని ఆలేరు నియోజకవర్గం శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, గోరువెచ్చని నీటిని త్రాగాలనీ, నిల్వ ఉంచిన నీటినీ వాడుకోకుండా ఉండాలి అని తెలిపారు. సీజనల్ వ్యాధులు సోక కుండా చూసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రైతులు వ్యవసాయ క్షేత్రంలో పనుల కోసం వెళ్లినప్పుడు విషసర్పలతో జాగ్రత్తగా ఉండాలని కాలనీలలో,గ్రామాల్లో, వ్యవసాయ క్షేత్రాల వద్ద కరెంటు స్తంభాలు తాకవద్దు అని తెలిపారు. అత్యవసర సమయంలో ఏదైనా సహాయం కోసం తనను కానీ తన కార్యాలయ సిబ్బందిని గాని సంప్రదించవచ్చు అని తెలిపారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్**



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను గుర్తిస్తామని మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారంగా హామీలను అమలు చేయాలని ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలో చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ జార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లుగానే మన ప్రభుత్వం కూడా అమలు చేయాలని అన్నారు.ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ హెల్త్ కార్డు బస్సు పాసు మిగతా రాయితీలు కల్పించి ఉద్యమకారులకు న్యాయం చేయాలని అలాగే ఉద్యమంలో పనిచేసి నష్టపోయి కేసులు కానటువంటి ఉద్యమకాలను గుర్తించడానికి ఒక కమిటీ వేయాలని ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. సెప్టెంబర్ 27 న సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో జరుగు ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమాన్ని ఉద్యమకాలు పెద్ద ఎత్తునహాజరు కావాలని ఆయన అన్నారు.భువనగిరిలో స్వరాజ్ షోరూమ్ దగ్గర నుండి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కార్లలో ర్యాలీతో వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా రాష్ట్ర కమిటీ మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి,ప్రధాన కార్యదర్శి పటోళ్ల, సురేందర్ రెడ్డి,జానకి రెడ్డి,గగన్ కుమార్, నెట్టెం భాస్కర్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి,నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య,మారగొని శ్రీనివాస్ గౌడ్,మంటి రమేష్,శీలం స్వామి. మల్లం వెంకటేశం, గంధంమల్ల, మల్లమ్మ,ఈ తాప,మల్లేశం రాంబాబు,దయానంద్ భూపాల్ అవినాష్, మరుగన్ శ్రీనివాస్,నోముల శంకర్, కదిరేని,స్వామి మంటి లింగం శంకర్, ఐటిపాముల పుష్ప, గంధ మల్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు,లోతట్టు ప్రాంతాలపై “ప్రత్యేక నిఘా పెట్టాలి”

**-గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించుటకు సంసిద్ధంగా ఉండాలి...**
**-అధికారులు హెడ్ క్వార్టర్ లో ఉండి సమన్వయంతో పనులు చేయాలి...**
**-ఎలాంటి ప్రాణ,ఆస్థి,జంతు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి...**
**-వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా...**



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/వర్ధన్నపేట :
భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు,లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు.ఆదివారం వర్ధన్నపేట మండలం ఇల్లంద ఎస్సి కాలనీలోని లోతట్టు ప్రాంతాలు , వర్ధన్నపేట కొనారెడ్డి చెరువును వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా, డాక్టర్ కడియం కావ్యతో కలిసి పరిశీలించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతాలను గుర్తించి,ప్రజలను సమీపంలో పునరావాస కేంద్రాలకు తరలించుటకు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు.అధికారులు గ్రామ పరిధిలో పురాతన, శిథిల భవనాలు,గుర్తించి నివాసితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. చెరువులు,వివిధ ప్రాజెక్టుల కాల్వలు నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. చెరువులు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అధికారులు హెడ్ క్వార్టర్ లో ఉండి సమన్వయంతో పనులు చేయాలనీ, ఎలాంటి ప్రాణ, ఆస్థి, జంతు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిస్థితి మెరుగు



పడేవరకు చెరువుల, వాగుల వద్ద చేపలు పట్టడానికి, స్నానాలకు అనుమతించవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ వినయ్ రెడ్డి,వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైతే తప్ప బయటకు రావద్దు...

**-భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి...**
**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



ప్రజా స్వేచ్ఛ తొర్రూరు:
పాలకుర్తి నియోజకవర్గంలో ఆదివారం ఉదయం నుండి జోరు వానలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి పలు గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఆత్యవసమైతే తప్పా బయటకు రావద్దని, ప్రయాణాలు కూడా వాయిదా వేసుకోవాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జనజీవనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మరో ఐదు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదురుకోవడానికి అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా కాలువలు, వరదలు వచ్చే పరివాహక ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాయపర్తి మండలం లోని మైలారం,కిష్టాపురం గ్రామాల్లో పర్యటించి ప్రజలకు ధైర్యం చెప్పారు.గ్రామ శివారులలో భారీ వర్షాలకు చెట్లు విరిగి రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను జెసిబి సహాయంతో తొలగించి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేసి ప్రజలకు ధైర్యం చెప్పారు. మండల నాయకులు, గ్రామ



నాయకులు, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



ప్రజా స్వేచ్ఛప్రతినిధి /నర్సంపేట:
గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రజలను కోరారు.భారీ వర్షాలతో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి.అందువలన అత్యవసరం అయితేనే ప్రజలు ఇంటి నుండి బయటకు రావాలని,విద్యుత్ స్తంభాలు తాకరాదు,చెట్ల కింద,శిధిలా భవనాల కింద లోతట్టు ప్రాంతాలలో ఉండకూడదన్నారు.అత్యవసర సమయాల్లో అధికారులకు సమాచారం ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలకు ఎదైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు సమాచారం ఇవ్వాలని తక్షణమే అధికారులు వారికి కావాల్సిన సహాయ చర్యలు తీసుకుంటారని తెలిపారు.

## సాగునీటి కాల్వలకు నిధులు మంజూరు చేసిన మంత్రికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం లోని సాగునీటి కాలువలకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో నిధులు మంజూరు చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఈతపరాములు అన్నారు.ఆదివారం నిర్వహించిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వందలాది మంది రైతులు సాగునీటి కోసం ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పట్టుదలతో కాల్వకు నిధులు మంజూరు చేయించడం పట్ల ఆయనకు మండల రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందని వారన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని సాగునీటి కాలువలకు నిధులు మంజూరు చేసి మరొక్కసారి నిరూపించారని ఆయన అన్నారు. సాగునీటి కాలువలకు నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## సీఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్ డే



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/కాజీపేట్
టీచర్స్ డే సందర్భంగా కాజిపేట్ సీఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే ని ఘనంగా నిర్వహించి టీచర్లకు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టీచర్స్ ని సన్మానించారు.అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతు సిఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో టీచర్స్ కు సన్మానం చేయడం అందులో ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.నా చేతుల మీదుగా సన్మానం చేయించడం నా భాగ్యంగా భావిస్తున్నానని,టీచర్స్ ఉత్తమ పౌరులను తీర్చిదిద్ది సమాజా అభివృద్ధి కి తమ వంతు కృషి చేస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 62వ కార్పొరేటర్ జక్కుల రవీందర్, 63 డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు, 47వ డివిజన్ నాయకుడు సిరిల్ లారెన్స్, సిలువేరు విజయభాస్కర్, ఇప్ప శ్రీకాంత్, దొంగల కుమార్, బర్ల రాజ్ కుమార్, భుషపాక శ్రీనివాస్ చుందూరు వాసు బండారి రాజేందర్, సిఎస్ఐ పాస్టర్ విక్టర్ పాల్, అయ్యగారు ఇంగ్లీష్ పాస్టర్ కృపమమ్మ, సెక్రెటరీ అయ్యల దానం , మహిళా ప్రణమిక లారెన్స్, ఏసు రాజన్న, ట్రెజరర్ ధర్మరాజు, ప్రభాకర్, డేవిడ్, జయక్క టోని ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/పరకాల:
నడికూడ మండల పరిధిలోని చర్లపల్లి,ముస్త్యాలపల్లి గ్రామాల్లో మృతిచెందిన శీలం నందిని,చాడ రాజిరెడ్డి,బొట్ల రాజయ్య కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బిజినెస్

# ప్రభుత్వ ఖజానాకు భారీగా జీఎస్టీ సొమ్ము..

### – ఆగస్ట్ నెలలో ఎంత వచ్చిందో తెలుసా?




భారతదేశ వస్తు, సేవల పన్ను జీఎస్టీ వసూళ్లు భారీగా వచ్చి చేరాయి. ఆగస్టు నెలలో వార్షిక ప్రాతిపదికన 10 శాతం పెరిగింది. ఈ కాలంలో ప్రభుత్వం రూ.1.75 లక్షల కోట్లు సమీకరించింది. గతేడాది ఇదే కాలంలో ప్రభుత్వ జీఎస్టీ వసూళ్లు రూ.1.59 లక్షల కోట్లు. అయితే గత నెలతో పోలిస్తే వసూళ్లు తగ్గుముఖం పట్టాయి. జూలై 2024లో జీఎస్టీ రూపంలో ప్రభుత్వ ఖజానాకు రూ.1.82 లక్షల కోట్లు వచ్చాయని గణాంకాలు చెబుతున్నాయి. భారత ప్రభుత్వం ఈ గణాంకాలను ఈరోజు సెప్టెంబర్ 1న విడుదల చేసింది. ఏడాది తొలి ఐదు నెలల్లో జీఎస్టీ వసూళ్లు 10.1 శాతం పెరిగి రూ.9.14 లక్షల కోట్లకు చేరాయి. దేశీయ ఆదాయం 9.2 శాతం పెరిగి రూ.1.25 లక్షల కోట్లకు చేరుకోగా, గతేడాది గణాంకాలతో పోలిస్తే ఈ నెలలో దిగుమతుల ఆదాయం 12.1 శాతం పెరిగి రూ.49,976 కోట్లకు చేరుకుందని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ పరోక్ష పన్నులు, కస్టమ్స్ ( CBIC ) చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. ఆగస్టు నెలలో రూ.24,460 కోట్ల విలువైన రీఫండ్‌లు జారీ చేసినట్లు, ఇది వార్షిక ప్రాతిపదికన 38 శాతం ఎక్కువ. రీఫండ్‌ల కోసం సర్దుబాటు చేసిన తర్వాత నికర దేశీయ ఆదాయం కేవలం 4.9 శాతం పెరిగి రూ. 1.11 లక్షల కోట్లకు చేరుకోగా, ఐజీఎస్‌టీ ఆదాయం 11.2 శాతం పెరిగింది. రీఫండ్ సర్దుబాటు తర్వాత నికర జీఎస్టీ ఆదాయం రూ. 1.5 లక్షల కోట్లుగా ఉంది. గత నెలలో ఇది 6.5 శాతం పెరిగింది. గత నెలలో నికర దేశీయ ఆదాయం 14.4 శాతం పెరిగి రూ.1.66 లక్షల కోట్లకు చేరుకుంది. మొత్తం రీఫండ్ మొత్తం రూ. 24,460 కోట్లుగా ఉంది. ఇందులో 58 శాతం దేశీయ వాపసులైతే, అంతకుముందు ఎగుమతిదారుల రీఫండ్‌లు ఉన్నాయి. ఆగస్టు వరకు నికర జీఎస్టీ ఆదాయం రూ. 8.07 లక్షల కోట్లుగా ఉంది. ఇది గతేడాది కంటే 10.2 శాతం ఎక్కువ. సెప్టెంబర్ 9న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరుగుతుందని, అందులో జీవిత బీమాపై జీఎస్టీకి సంబంధించిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# మార్కెట్‌లోకి బజాజ్ నుంచి కొత్త బైక్.. పెట్రోల్ అక్కర్లేదు..!

బజాజ్ కంపెనీ ఇటీవలే ప్రపంచంలోనే మొట్టమొదటిసారి సిఎన్‌జీ తో నడిచే బైక్‌ను విడుదల చేయడం ద్వారా ప్రపంచాన్ని ఆశ్చర్యపర్చింది. అయితే ఇప్పుడు బజాజ్ మరో అడుగు ముందుకేసి ఇథనాల్‌తో నడిచే ఈ ద్విచక్ర వాహనాన్ని అతి త్వరలో విడుదల చేయబోతోంది. బైక్‌లో 100 సీసీ ఇంజన్ ఉంటుంది. ఫ్రీడమ్ 125 తర్వాత మరింత సరసమైన మోటార్‌సైకిల్‌ను బజాజ్ అభివృద్ధి చేసిందిఈ ఇథనాల్ బైక్ వచ్చే ఏడాది మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉంది. దీని గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం. బజాజ్ ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఇథనాల్‌తో నడిచే ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల వాహనాలను విడుదల చేయడానికి కంపెనీ సిద్ధంగా ఉన్నామని తెలిపింది. రాబోయే ఇథనాల్ బైక్ 100 సిసి సెగ్మెంట్‌లో వస్తుంది. FY 2025 చివరి త్రైమాసికంలో (జనవరి–మార్చి)లో విడుదలయ్యే అవకాశం ఉంది. బజాజ్ ఫ్రీడమ్ CNG , చేతక్ బ్రాండ్ నుంచి క్లీన్–ఎనర్జీ కేటగిరీలోని ఇతర ఆఫర్‌లు, ఈ పండుగ సీజన్‌లో కంపెనీ దాదాపు 100,000 యూనిట్లను డెలివరీ చేసే అవకాశం ఉంది. ఇది బజాజ్ ఆటో మొదటి ఇథనాల్ టూ–వీలర్ అయినప్పటికీ, ఇతర ద్విచక్ర వాహనాల



కంపెనీలు ఇప్పటికే కాన్సెప్ట్‌లు లేదా ప్రోటోటైప్‌లను ప్రదర్శించాయి. టివిఎస్ మోటార్ కంపెనీ కొన్ని సంవత్సరాల క్రితం E 100 లేదా 100 శాతం ఇథనాల్‌తో పనిచేసే 200ని వెల్లడించింది. ఫ్లెక్స్ టెక్‌తో 20-E 85 ఇంధనంతో నడుస్తున్న హెూండా CB300F జనవరిలో జరిగిన ఇండియా మొబిలిటీ ఎక్స్‌పో 2024లో ప్రదర్శించింది. ప్రయోగ ప్రణాళికలు, ఇంధన లభ్యత గురించి మరిన్ని వివరాలు వచ్చే నెలలో వెల్లడి కానున్నాయి. అయితే బజాజ్ దాని ప్రస్తుత ఉత్పత్తులలో ఒకదానిని అప్‌డేట్ చేస్తుందా లేదా ఇథనాల్ ద్విచక్ర వాహనం కోసం సరికొత్త ఆఫర్‌ను ప్రవేశపెడుతుందా అనేది చూడాలి. ఇ 20 అవసరాలకు అనుగుణంగా ఆయిల్ పంపులు అప్‌గ్రేడ్ అవుతున్నప్పటికీ ఇథనాల్ లభ్యత ఆందోళనకరంగానే ఉంది. 2023లో ప్రవేశపెట్టిన BS 6 2.0 అప్‌డేట్, 20 శాతం ఇథనాల్ బ్లెండింగ్‌తో సహా ఇంధన ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ప్రస్తుత ఉత్పత్తి శ్రేణిని అప్‌డేట్ చేస్తుంది. బజాజ్ తన క్లీన్–ఎనర్జీ వాహనాలతో ఈ పండుగ సీజన్‌లో నెలవారీ విక్రయాలలో దాదాపు 100,000 యూనిట్లను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్, కొత్త ఫ్రీడమ్ 125 సిసి ఉన్నాయి. కంపెనీ చేతక్ శ్రేణిని విస్తరించేందుకు కూడా కృషి చేస్తోంది. మరిన్ని వేరియంట్‌లను వరుసగా తక్కువ, అధిక ధరలకు బజాజ్ ఆటో ప్లాన్ చేసింది.

# జీడీపీ గ్రోత్ తగ్గడానికి ఆ రెండే కారణం

### –ఆర్బీఐ గవర్నర్

### –ప్రభుత్వ ఖర్చుల్లో ప్రతిష్ఠంభన, వ్యవసాయం మందగమనాలే కారణం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ వృద్ధిరేటు 15 నెలల కనిష్ఠ స్థాయికి పడిపోవడంపై రిజర్వు బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ స్పందించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం పెట్టే ఖర్చుల్లో ప్రతిష్ఠంభన నెలకొనడం వల్లనే వృద్ధిరేటు మందగించిందని ఆయన వ్యాఖ్యానించారు.ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో వృద్ధి 7.1 శాతంగా ఉంటుందని రిజర్వు బ్యాంక్ అంచనావేయగా, కానీ 6.7 శాతానికి పరిమితమైంది. వినిమయం, పెట్టుబడులు, తయారీ, సేవలు, నిర్మాణ రంగాలు ఏడు శాతానికి పైగా వృద్ధిని



కనబరిచినప్పటికీ మిగతా రంగాల్లో మందకొడి నెలకొన్నదని పేర్కొంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చులు తగ్గించుకోవడం, వ్యవసాయ రంగాల్లో నెలకొన్న మందకొడి పరిస్థితుల కారణంగా దేశ వృద్ధిరేటు తగ్గిందని దాస్ వ్యాఖ్యానించారు ఎన్నికల నేపథ్యంలో తొలి త్రైమాసికంలో ప్రభుత్వ ఖర్చులు తగ్గినప్పటికీ..వచ్చే త్రైమాసికాల్లో మళ్లీ పెరిగే అవకాశాలున్నాయని, తద్వారా వృద్ధిరేటు పుంజుకుంటుందని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏప్రిల్ నుంచి జూన్ మధ్యకాలంలో వ్యవసాయ రంగంలో 2 శాతం మాత్రమే వృద్ధిని సాధించింది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా అంచనావేసినదానికంటే వర్షాలు అధికంగా కురియనుండటంతో వ్యవసాయం మెరుగైన వృద్ధి సాధించే అవకాశాలున్నాయని చెప్పారు.

# రోహిత్ చాలా తెలివైన క్రికెటర్.. అతడికి అంపైరింగ్ తేలిక

భారత కెప్టెన్ రోహిత్ శర్మ క్రీజులో ఉంటే ప్రత్యర్థి బౌలర్లకు హడలే. కాలు కదపకుండానే అలవోకగా భారీ సిక్సర్లు కొట్టే హిట్‌మ్యాన్.. ఫుల్‌షాట్ ఆడాడానుకో ఆ బంతి ఇక స్టాండ్స్‌లోకే. ఈ మధ్యే టీమిండియాను పొట్టి ప్రపంచ కప్ చాంపియిన్‌గా నిలిపిన రోహిత్‌పై అంపైర్ అనిల్ చౌదురీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ చాలా తెలివైన క్రికెటర్ అని, అతడికి క్రికెట్ 'ఐక్యూ' చాలా ఎక్కువని అనిల్ వెల్లడించాడు అంతర్జాతీయ క్రికెట్ మండలి అంపైరింగ్ ప్యానెల్‌లో ఒకడైమన అనిల్ చౌదరీ తాజాగా పోడ్‌కాస్ట్‌లో మాట్లాడాడు. తన అంపైరింగ్ కెరీర్ గురించి.. మైదానంలో తాను చూసిన గొప్ప ఆటగాళ్ల గురించి చెప్పిన ఆయన రోహిత్ శర్మను ఆకాశానికెత్తేశాడు. 'మనకు మైదానంలో రోహిత్ ప్రశాంతంగా ఉన్నట్టు కనిపిస్తాడు. కానీ, అతడు చాలా తెలివైన క్రికెటర్. అవును.. అతడు చాలా స్మార్ట్. అతడి క్రికెట్ ఐక్యూ చాలా ఎక్కువ' అని అన్నాడు. అంతేకాదు రోహిత్ బ్యాటింగ్ చేసేటప్పుడు అతడి ఆలోచనా శక్తిని అంచనా వేయడం చాలా కష్టమని అనిల్ తెలిపాడు.






### కచ్చితత్వంతో షాట్లు

'రోహిత్ బ్యాటింగ్ చేస్తుంటే ఒక బౌలర్ గంటకు 120 కిలోమీటర్ల వేగంతో బంతిని విసిరినట్టు అనిపిస్తుంది. అతడు కచ్చితత్వంతో షాట్లు ఆడుతాడు. ఏమాత్రం కంగారుపడడు. అందుకని అతడికి అంపైరింగ చేయడం చాలా తేలిక. మరోవిషయం.. రోహిత్ చాలా అప్పీల్స్‌లో భాగమవుతాడు. 'ఔట్ అని అనుకుంటున్నా' అని తన నిర్ణయాన్ని చెప్పేస్తాడు. చూడ్డానికి మనందరికీ హిట్‌మ్యాన్ సరదాగా కనిపిస్తాడు. కానీ, అతడు మనం అనుకునేంత సరదా మనిషి మాత్రం కాదు' అని అనిల్ వెల్లడించాడు.వన్డేల్లో రోహిత్ డబుల్ సెంచరీ కొట్టిన రోజును కూడా ఈ సందర్భంగా అనిల్ గుర్తు చేసుకున్నాడు. అప్పుడు నేను టీవీ అంపైర్‌గా ఉన్నాను. కోల్‌కతాలో అనుకుంటా అతడు రెండొందలు కొట్టాడు. ఆ మ్యాచ్‌లో మిగతా భారత ఆటగాళ్లకు యార్కర్లు అనిపిస్తుంటే.. అతడు మాత్రం అలవోకగా సిక్సర్లు బాదేస్తున్నాడు. అతడు నిజంగా ఓ ప్రత్యేక ఆటగాడు. రోహిత్ కొంచెం బద్ధకస్తుడే. కానీ, ఆటపై అతడికి ఉన్న అవగాహన అమోఘం' అని అనిల్ చెప్పాడు. 2021లో అనిల్ ఆన్ ఫీల్డ్ అంపైరింగ్ కెరీర్ మొదలైంది. ఇప్పటివరకూ ఆయన 4 టెస్టులు, 26 వన్డేలు, 44 టీ20లకు అంపైరింగ్ చేశాడు. ఏ ప్లస్ అంపైర్ అయిన అనిల్‌కు ఐసీసీ ఒక్కో మ్యాచ్‌కు రూ.40 వేలు చెల్లిస్తోంద.

# టీ20లకు వెస్టిండీస్ దిగ్గజం వీడ్కోలు.. ఆఖరి టోర్నీ అదే..!

వెస్టిండీస్ లెజెండ్ డ్వేన్ బ్రావో పొట్టి ఫార్మాట్‌కు కూడా వీడ్కోలు పలికాడు. ఇప్పటికే వన్డేలకు, టెస్టులతో పాటు ఐపీఎల్ నుంచి వైదొలిగిన బ్రావో ఫ్రాంచైజీ క్రికెట్‌కు కూడా రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం ఆడుతున్న కరీబియన్ ప్రీమియర్ లీగ్ తన టీ20 కెరీర్‌లో ఆఖరిదని తేల్చేశాడు. ప్రపంచంలోనే మేటి ఆల్‌రౌండర్ అయిన బ్రావో తన వీడ్కోలు నిర్ణయాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడించాడు. నా క్రికెట్ కెరీర్‌లో ఇది నిజంగా గొప్ప ప్రయాణం అని బ్రావో అన్నాడు.'ఇది నిజంగా గొప్ప జర్నీ. ఈ రోజుతో కరీబియన్ ప్రీమియర్ లీగ్‌కు కూడా వీడ్కోలు పలుకుతున్నా. ఇదే నా ఆఖరి సీపీఎల్. నా కరీబియన్ జనం ముందు చివరి టోర్నమెంట్ ఆడేందుకు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నా. ఎక్కడైతే నా కెరీర్



మొదలైందో.. అక్కడే కెరీర్ ముగిస్తున్నాను' అని బ్రావో తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు. ప్రస్తుతం సీపీఎల్‌లో బ్రావో ట్రిన్‌బగో నైట్ రైడర్స్ జట్టుకు ఆడుతున్నాడు.వెస్టిండీస్ తరఫున రెండు టీ20 వరల్డ్ కప్‌లు గెలుపొందిన బ్రావో ఐపీఎల్‌లో అదరగొట్టాడు. ముంబై ఇండియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీలకు ఆడిన అతడు అత్యధిక వికెట్ల వీరుడిగా పేరొందాడు. అయితే.. తన సుదీర్ఘ ఐపీఎల్ కెరీర్‌కు బ్రావో 2023లో వీడ్కోలు పలికాడు.ఐపీఎల్‌లో ఈ వెటరన్ ఆల్‌రౌండర్ 161 మ్యాచ్‌లు ఆడి.. 183 వికెట్లు తీశాడు. 1,560 రన్స్ చేశాడు. ఈ లీగ్‌లో అతను 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. రిటైర్మెంట్ తర్వాత బ్రావో చెన్నై సూపర్ కింగ్స్ బౌలింగ్ కోచ్‌గా నియమితులయ్యాడు. ప్రస్తుతం బ్రావో అఫ్గనిస్థాన్ జట్టు బౌలింగ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

## స్పోర్ట్స్

# మూడేండ్లలో 17 సెంచరీలు.. సచిన్ రికార్డుకు ఎసరు




ప్రపంచ క్రికెట్‌లో భారత దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఓ శిఖరం. టెస్టులు, వన్డేల్లో మాస్టర్ బ్లాస్టర్ నెలకొల్పిన రికార్డులు కోకొల్లలు. దాంతో, ఈతరం క్రికెటర్లలో సచిన్ దరిదాపుల్లోకి కూడా ఎవరూ వెళ్లలేరని అంతా అనుకున్నారు. కానీ, ఒకే ఒక్కడు వరుస శతకాలతో సచిన్ రికార్డులను బ్రేక్ చేసేందుకు వస్తున్నాడు. మంచినీళ్లు తాగినంత సులువుగా సెంచరీలు కొట్టేస్తున్నాడు. అతడే ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్ సంప్రదాయ క్రికెట్‌కు అధునాతన షాట్లను జోడించి ఆడే రూట్ అనతికాలంలోనే దిగ్గజ ఆటగాడిగా ప్రశంసలందుకున్నాడు. స్వీప్, రివర్స్‌స్వీప్ షాట్లతో బౌలర్ల లయను దెబ్బతీసే రూట్‌కు అర్ధ సెంచరీలను శతకాలుగా మలచడం వెన్నతో పెట్టిన విద్యక్రీజులోకి రావడమే ఆలస్యం వేరులా పాతుకుపోయే రూట్.. చాపకింద నీరులా పరుగులు రాబట్టడంతో దిట్ట. లార్డ్స్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 103 పరుగులతో ఇంగ్లడ్ తరఫున టెస్టుల్లో అత్యధిక సెంచరీలు కొట్టిన బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. 2021కి ముందు 17 సెంచరీలతో ఎక్కడో ఉన్న అతడు.. ఇప్పుడు 34వ శతకం బాదేశాడంటే అతడి ప్రతిభ, పట్టుదల ఏపాటివో అర్థమవుతాయి.శతకాల దాహంతో.. సుదీర్ఘ ఫార్మాట్‌లో రారాజుగా వెలుగొందుతున్న రూట్ కెరీర్‌ని 2021కి ముందు 2021 తర్వాత అని చెప్పాల్సి వస్తుంది. అవును ఈ మూడేండ్ల కాలంలోనే ఈ సొగసరి బ్యాటర్ 17 పర్యాయాలు మూడంకెల స్కోర్ చేశాడు. తన సమకాలీకులు ఫ్యాబ్ 4లో ఉన్న స్టీవ్ స్మిత్, కేన్ విలియమ్సన్, విరాట్ కోహ్లీలు ఈ కాలంలో 10 సెంచరీలు కూడా కొట్టలేకపోయారు. విలియమ్సన్ 9 శతకాలు బాదగా.. స్మిత్ ఆరు, కోహ్లీ 2 సెంచరీలకే పరిమితం అయ్యారు. కానీ, రూట్ మాత్రం అలవోకగా శతక గర్జన చేస్తూ వాళ్లను దాటేసి టెస్టు క్రికెట్‌లో యూనివర్సల్ బాస్‌గా అవతరించాడు. అవును.. రూట్ శతకాల దాహంతో దూసుకెళ్తున్నాడు. 34 సెంచరీతో ఇంగ్లండ్ లెజెండ్ అలెస్టర్ కుక్ రికార్డును బ్రేక్ చేసిన ఈ రన్ మెషీన్ ఇక సచిన్ రికార్డులపై గురి పెట్టాడు.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492